క్లుప్తంగా

రక్తదానంతో ప్రాణాలు నిలపండి



రక్తదానం చేస్తున్న దృశ్యం

గుంతకల్లు: ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలు నిలపాలని వక్తలు పిలుపునిచ్చారు. బుధవారం జేవీవీ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పదుల సంఖ్యలో రక్తదానం చేసిన విద్యార్థులకు ప్రశంసపత్రాలను అందజేశారు. వారిని నుంచి సేకరించిన రక్తంను ప్రభుత్వ ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంక్‌కు అందజేసినట్లు జేవీవీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ తెలిపారు. అలాగే కళాశాలలో స్టెప్ వెస్ట్ రాయలసీమ జోన్ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు సామాన్యుడు శక్తివంతుడిగా మారడం ఎలా అనే అంశంపై శిక్షణ ఏర్పాటు చేశారు. అపద్బాంధవ సంస్థ అధ్యక్షుడు సునీల్, భారత రాజ్యాంగ అవగాహన వేదక అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికీ రిటైర్మెంట్ తప్పదు



మస్తాన్‌వలి దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు: ప్రతి ఉద్యోగికీ రిటైర్మెంట్ తప్పదని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డివిజన్ సహాయ కార్యదర్శి మస్తాన్‌వలి బుధవారం పదవీ విరమణ చేశారు. రైల్వే ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేసి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేతోపాటు యూనియన్ జనరల్ సెక్రటరీ శంకర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మస్తాన్‌వలి సేవలను కొనియాడారు. అనంతరం మస్తాన్‌వలి దంపతులను పూలమాలలు, దుశ్శాలువాతో సత్కరించారు. సీనియర్ డీపీఓ జయశంకర్‌చౌహన్, మజ్దూర్ యూనియన్ గుంతకల్లు డివిజన్ ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, మాజీ డివిజన్ ప్రధాన కార్యదర్శులు సుబ్బనరసయ్య, కళాధర్, ఫణిస్వామి. వైఎస్సార్‌సీపీ నాయకులు తిమ్మారెడ్డి, అహమ్మద్‌బాషా, నూర్‌నిజామి పాల్గొన్నారు.

8న సత్యసాయి బాబా విగ్రహ ప్రతిష్ట

తాడిపత్రి టౌన్: స్థానిక శివాలయం రోడ్డు షిర్డీ సాయిబాబా ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించిన భగవాన్ సత్యసాయి బాబా మందిరంలో ఈనెల 8న స్వామి విగ్రహ ప్రతిష్ట చేపట్టనున్నట్లు సత్యసాయి సేవా సమితి సభ్యులు తెలిపారు. అలాగే సత్యసాయి లక్ష్మీ నారాయణస్వామి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ భవనాన్ని ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని వారు తెలిపారు.

నాడు-నేడు పనుల పరిశీలన



ఏ.కొండాపురంలో నాడు-నేడు పనులను పరిశీలిస్తున్న అధికారులు

పుట్లూరు: మండలంలోని ఏ.కొండాపురం ప్రభుత్వ పాఠశాలలో చేపడుతున్న నాడు-నేడు పనులను బుధవారం మండల స్పెషల్ ఆఫీసర్ రజనీకాంత్‌రెడ్డి పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం అరకటివేముల గ్రామ సచివాలయంలో రికార్డులను తనిఖీ చేసి, హౌసింగ్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పురోగతిపై ఆరా తీశారు. ఈఓఆర్డీ ఆనంద్‌ప్రసాద్, ఏంఈఓ శ్రీదేవి, హౌసింగ్ ఏఈ లోకేష్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాఘవనాయుడు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు రూరల్: మండలంలోని వైటీ.చెరువు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త నారాయణ రెండు రోజుల క్రితం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తనవంతు ఆర్థిక సాయాన్ని అందజేశారు. వైఎస్సార్‌సీపీ అన్ని విధాలా అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని వారికి భరోసా ఇచ్చారు.

గతంలో హామీలు అమలు చేశావా బాబూ?

● ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

బుక్కరాయసముద్రం: టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేశారా అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రశ్నించారు. బుధవారం సాయంత్రం దండువారిపల్లిలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు ప్రజలకు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ప్రజలు 600 వందల హామీలను ఇచ్చి వీటిలో ఒక్క హామీ అయినా నెరవేర్చారా అని నిలదీశారు. ఎన్నికల తరుణంలో ప్రజలను మరోసారి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. చంద్రబాబు ప్రకటించిన మానిఫెస్టోను పత్రికల పబ్లిసిటీ కోసమే ప్రకటించారని విమర్శించారు. గత ప్రభుత్వంలో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు మాత్రమే లబ్ధి పొందారన్నారు. రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జగననన్న పాలన భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. జగనన్న ప్రతిష్టాత్మకంగా సచివాలయాలను ప్రవేశపెట్టంతో పాటు 50 ఇళ్లకు ఒక వలంటీర్‌ను నియమించారన్నారు. ప్రజలు ఎవరూ ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ఇళ్ల వద్దకే వచ్చి అర్హత ఉంటే పథకాలు అన్నీ వర్తింపజేసేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కులమత, పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన అన్ని కుటుంబాలకు పథకాలు అందుతున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే 2024లో వైఎస్సార్ సీపీ పార్టీని గెలిపిస్తాయన్నారు. జెడ్పీటీసీ భాస్కర్, సీనియర్ నాయకులు ఆలూరి రమణారెడ్డి, తహసీల్దార్ మోహన్‌కుమార్, వైఎస్సార్ సీపీ యువనేత ఆలూరి ఎర్రిస్వామిరెడ్డి, ఎంపీడీఓ విజయభాస్కర్, సొసైటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంకే నరేష్, గువ్వల రాజశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామగోపాల్, మిద్దె కుళ్లాయప్ప, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, నాయకులు పెద్దిరెడ్డి, శేఖర్‌రెడ్డి, రవి, వీరాంజినేయులు, మహానందరెడ్డి, శ్రీరాములు, కాటమయ్య, రామచంద్రారెడ్డి, కొండమీద రాయుడు, సాకే లక్ష్మి నారాయణ, రంగా తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ట



కార్యక్రమంలో పాల్గొన్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి టౌన్: బొందలదిన్నె గ్రామంలో బుధవారం వరసిద్ధి వినాయక విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి హాజరై స్వామికి ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ పురుషోత్తమరెడ్డి, వెంకటేశ్వరి గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు నీలం సంజీవరెడ్డి వర్ధంతి

గార్లదిన్నె: కల్లూరులో గురువారం మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి 27వ వర్ధంతి నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఏకే నరసింహులు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

రైల్వే సమస్యలు పరిష్కరించండి



డీఆర్‌ఎంకు వినతిపత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు

గుంతకల్లు: జిల్లా వ్యాప్తంగా నెలకొన్న రైల్వే సమస్యలను పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డీ.జగదీష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం డీఆర్‌ఎం కే.వెంకటరమణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గుత్తి రైల్వేస్టేషన్ మీదుగా రోజూ పదుల సంఖ్యలో ప్రయాణికుల రైళ్లు, గూడ్స్‌లు రాకపోకలు సాగిస్తుంటాయని, కొత్తగా నిర్మించిన మరో రెండు ప్లాట్‌ఫారమ్‌లను వెంటనే అందుబాటులోకి తెవాలని కోరారు. ప్లాట్‌ఫారం మొత్తం షెల్టర్లు లేకపోవడంతో ఎండకు, వర్షానికి చంటి బిడ్డల తల్లులు, వృద్ధులు నిలువ నీడలేక ఇబ్బందులు పడుతున్నారని, ఇక అనంతపురం రైల్వేస్టేషన్‌లో ఎస్కలేటర్లు, లిఫ్టులు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతి ప్లాట్‌ఫారంలోను టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గుంతకల్లు మీదగా నడుస్తున్న పలు ప్యాసింజర్ రైళ్ల వేళకు నడిచేలా చూడాలన్నారు. గుంతకల్లులోని ధర్మవరం ఎల్‌సీ గేట్‌ను తొలగించి ఆర్‌యూబీ నిర్మించాలని కోరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.వీరభద్రస్వామి, పట్టణ, రూరల్ కార్యదర్శులు గోపీనాథ్, రాముల్‌రాయల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై అధికారుల నిలదీత



అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు

గుత్తి: పలు సమస్యలపై కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమిషనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు వరలక్ష్మి, పద్మలత, కౌన్సిలర్లు బుసా రూపావతి, వాల్మీకి శివ, ఫరూక్, ఖాజా ఖాన్, కేవీ రమణ, అంజల, పుష్పావతి, నరేష్‌లు సమస్యలను లేవనెత్తారు. డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు వంటి సమస్యలపై అధికారులను నిలదీశారు. గత నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో తాము ఆమోదించని అంశాలను కూడా అధికారులు ఆమోదించినట్లు రికార్డుల్లో రాయడం ఎంత వరకు సమంజసమని అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు మైనుద్దీన్, మున్సిపల్ డీఈ ఇంతియాజ్, ఏఈ శరత్ చంద్ర, పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి



మాట్లాడుతున్న ఏడీఏ నారాయణనాయక్

శింగనమల: ఖరీఫ్ సీజన్ ప్రారంభం నేపథ్యంలో ఎరువులు, పురుగు మందులను అందుబాటులో ఉంచుకోవాలని గుత్తి ఏడీఏ నారాయణ నాయక్ దుకాణదారులకు సూచించారు. బుధవారం మండలంలోని సీ.బండమీదపల్లి ఆర్బీకేలో ఎరువుల దుకాణాదారులు, ఆర్బీకే సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు డీబీటీ ద్వారానే ఎరువులు పంపిణీ చేయాలన్నారు. రైతులకు తప్పకుండా బిల్లులు అందించాలన్నారు. ధరల పట్టిక, స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. కాలం చెల్లిన మందులు, విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏఓ చిన్నమ్మ, సిబ్బంది అమరేష్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా విక్రయదారులకు ప్రత్యామ్నాయ ఉపాధి



నాటుసారా కేసుల్లో ఉన్న వారితో కలిసి వీసీలో పాల్గొన్న అధికారులు

గుత్తి రూరల్: గ్రామాల్లో నాటుసారా తయారీ, విక్రయాలు మానేసిన వారితో పాటుగా పాత నేరస్తులకు ప్రభుత్వం ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను చూపుతామని జిల్లా అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్‌రెడ్డి, డీఆర్‌డీఏ, వెలుగు అధికారులు తెలిపారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో మధ్యాహ్నం నాటుసారా కేసుల్లో ఉన్న వారికి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మహబూబ్ బాషా, సీఐ వెంకటరామిరెడ్డి, ఎంపీడీఓ చిత్రా శ్రీనివాసులు, సెబ్ సీఐ వరలక్ష్మి వీసీ ద్వారా బసినేపల్లి, బసినేపల్లి తండా, పట్టణానికి చెందిన నాటుసారా విక్రేతలకు అవగాహన కల్పించారు. నాటుసారా తయారీ, విక్రయమే వృత్తిగా చేసుకున్న వారికి ప్రత్యామ్నాయ వృత్తులు, వ్యాపారాలు చేసుకునేందుకు ప్రభుత్వం ద్వారా ప్రొత్సహిస్తామన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పిస్తామన్నారు. వీఆర్ఓ రంగయ్య, వెలుగు సిబ్బంది, సివిల్, సెబ్ పోలీసులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

గార్లదిన్నె: తిమ్మంపేట సమీపంలో 44వ జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి.108 సిబ్బంది వివరాల మేరకు.. వజ్రకరూరు నుంచి పోతన్న, రామలక్ష్మి బైక్‌పై మర్తాడుకు బయలుదేరారు. తిమ్మంపేట సమీపంలో గార్లదిన్నెలోకి క్రాస్ చేస్తుండగా వెనుక నుంచి బొలెరో వాహనం ఢీకొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వారిని 108లో అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

రెండు కార్లు ఢీ...ఒకరికి గాయాలు

శింగనమల క్రాస్ సమీపంలో 44వ జాతీయ రహదారిపై రెండు కార్లు ఢీకొనడంతో ఒకరికి గాయాలయ్యాయి. 108 సిబ్బంది వివరాల మేరకు.. అనంతపురము నుంచి గుత్తి వైపు రెండు కార్లు వెళ్తుండగా శింగనమల క్రాస్ సమీపంలోకి రాగానే ముందు వెళ్తున్న కారు డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుక నుంచి మరొక కారు ఢీకొంది. ఘటనలో వెనుక కారులో ఉన్న శ్రావ్యశ్రీ అనే అమ్మాయికి గాయాలయ్యాయి. వెంటనే ఆమెను 108లో అనంతపురం తరలించారు.

ప్రజలకు శుద్ధనీరు సరఫరా చేయాలి

గుంతకల్లుటౌన్: పట్టణ ప్రజలకు శుద్ధనీరు సరఫరా చేయాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ విశ్వనాథ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎస్.ట్యాంక్‌లో నిల్వ ఉన్న తాగునీరు రంగు మారిందని, ఆ నీటిని ఫిల్టర్‌బెడ్స్‌లో సరిగ్గా శుద్ధి చేయని కారణంగానే పలు కాలనీల ప్రజలకు కలుషిత నీరుసరఫరా అవుతోందన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, చెత్తపై యూజర్ ఛార్జెస్ ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిమి రామాంజి, పట్టణాధ్యక్షుడు రాఘవేంద్ర, కార్యదర్శి వాసం రవి, నాయకులు శేకన్న, విజయలక్ష్మి, రంగన్న, కేశవ, రవీంద్ర, చక్రధర్ పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు ప్రశంసనీయం



వలంటీర్లతో ఎంపీపీ విశాలాక్షి, సర్పంచ్

గుత్తి రూరల్: ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేరుస్తున్న వలంటీర్ల సేవలు ప్రసంశనీయమని ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, సర్పంచ్‌లు మహబూబ్ బీ, సుశీలమ్మ పేర్కొన్నారు. బుధవారం బసినేపల్లిలో బసినేపల్లి తండా, బసినేపల్లి గ్రామాల వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజల ముంగిటకు ప్రభుత్వ సేవలను అందించేందుకు వలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చారన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు నేరుగా ఇంటి వద్దకే వెళ్లి అందించడంలో వలంటీర్లు ముఖ్య భూమిక పోషిస్తున్నారన్నారు. ఉప సర్పంచ్ హనుమంతు, వైఎస్సార్‌సీపీ నాయకులు లాలూనాయక్, మురళీధర్‌రెడ్డి, విజయలక్ష్మి, మస్తాన్, తిమ్మారెడ్డి, సుధాకర్, రామంజి, కార్యదర్శి ధనలక్ష్మి పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ సాజిదాబేగం

తాడిపత్రి టౌన్: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని సీడీపీఓ సాజిదాబేగం పేర్కొన్నారు. బుధవారం రావివెంకటాంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సమావేశం జరిగింది. ఈసందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ బాలికలకు 18, బాలురకు 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలన్నారు. బాల్య వివాహాలతో చిన్నారుల జీవితాలు నాశనమవుతాయన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, సిబ్బంది, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లకు సన్మానం



కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న దృశ్యం

పామిడి: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఇటీవల బదిలీ అయిన కానిస్టేబుళ్లు ఖాదర్, ఇమ్రాన్, కృష్ణ, నాగార్జునను బుధవారం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారి సేవలను వక్తలు కొనియాడారు. ఏఎస్ఐ వలి, హెడ్ కానిస్టేబుల్ లాలూ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

యాడికి: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ రవీంద్రారెడ్డిని బుధవారం ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కానిస్టేబుల్ సేవలను కొనియాడారు. ఏఎస్ఐలు వెంకటేష్, రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం



నాజియా(ఫైల్)

గుంతకల్లుటౌన్: పట్టణానికి చెందిన ఓ బాలిక అదృశ్యమైంది. వన్‌టౌన్ సీఐ రామసుబ్బయ్య వివరాల మేరకు..పట్టణంలోని రామిరెడ్డి కాలనీకి చెందిన మహమ్మద్ షరీఫ్ మూడవ కుమార్తె నాజియా(17) మంగళవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు తెలిసిన చోటల్లా వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో బుధవారం బాలిక తండ్రి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాలిక ఆచూకీ కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

నాటుసారా విక్రేత అరెస్టు

గుత్తి రూరల్: చెర్లోపల్లిలో నాటుసారా విక్రయిస్తున్న కదిరప్ప అనే వ్యక్తిని బుధవారం సెబ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈసందర్భంగా 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామని సెబ్ ఎస్ఐ అలీ అహ్మద్ తెలిపారు.

ఏఎస్ఐ బదిలీ

గార్లదిన్నె: స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఏఎస్ఐ దేవదాసు బదిలీపై బెళుగుప్ప వెళ్లినట్లు ఎస్ఐ సాగర్ తెలిపారు. కానిస్టేబుల్ అల్తాఫ్‌ను ఉన్నతాధికారులు అనంతపురం 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసినట్లు పేర్కొన్నారు.

ట్రాక్టర్ బోల్తా - ఆరుగురికి గాయాలు



గాయపడిన రామాంజనమ్మ

తాడిపత్రి: మండలంలోని బొందలదిన్నె సమీపంలో మంగళవారం అర్ధరాత్రి ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడిన ఘటనలో ఆరుగురు గాయపడ్డారు. బాధితులు తెలిపిన మేరకు... అక్కన్నపల్లిలోని గిబియోన్ మినిస్ట్రీస్‌కు చెందిన 20 మంది క్రైస్తవులు వైఎస్సార్ జిల్లా, కొండాపురం మండలం, బుక్కపట్నం గ్రామంలో జరుగుతున్న సువార్త ప్రార్థనల్లో పాల్గొనేందుకు మంగళవారం ట్రాక్టర్‌లో వెళ్లారు. రాత్రి 11.30 గంటలకు ప్రార్థనలు ముగించుకుని స్వగ్రామానికి వస్తుండగా అర్ధరాత్రి 12.30 గంటలకు బొందలదిన్నె సమీపంలోకి చేరుకోగానే వేగంగా దూసుకొచ్చిన కారు ట్రాక్టర్ ఇంజిన్‌ను ఢీకొంది. ఆ సమయంలో ట్రాలీ బోల్తాపడడంతో అందులో ఉన్న రామాంజినమ్మ, ప్రేమ్ కుమార్, అజయ్ తీవ్రంగా గాయపడ్డారు. వీరికి తాడిపత్రిలోని సీహెచ్‌సీలో ప్రథమ చికిత్స అందజేసి, మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. స్వల్పంగా గాయపడిన గాయత్రి, మునెమ్మ, ఓబులేసు తాడిపత్రి సీహెచ్‌సీలో చికిత్స పొందారు. ఘటనపై తాడిపత్రి రూరల్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

బాల్య వివాహంపై కౌన్సెలింగ్

నార్పల: మండల కేంద్రంలో బాల్య వివాహం తలపెట్టిన తల్లిదండ్రులకు బుధవారం మండల ప్రత్యేక అధికారి మహమ్మద్ రఫీ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునే వయస్సులో బాల్య వివాహాలు చేయడం ద్వారా వారి జీవితం నాశనం అవుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణస్వామి, ఎంపీడీఓ దివాకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీవాణి, ఈఓఆర్డీ లక్ష్మీనరసింహ, మహిళా సంరక్షణ కార్యదర్శులు సౌజన్య, వాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏకాదశి పూజలు

పామిడి: పట్టణంలోని చిన్నవిఠోబస్వామి ఆలయంలో రంగసుభేపిర్కా ఆధ్వర్యంలో బుధవారం ఏకాదశి పూజలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేపట్టారు. అనంతరం రుక్మిణీ పాండురంగస్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రాకారోత్సవం గావించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు టీటీ నాగభూషణ్‌రావు, సెక్రటరీ టీటీ శ్రీనివాసరావు, సభ్యులు మంజునాథ్‌రావు, చౌదరి, యల్ రమేష్, భజన మండలి అధ్యక్షుడు మురళీసుందర్, ఉపాధ్యక్షుడు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర ముఖద్వారం ప్రారంభం

ఉరవకొండ రూరల్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఉత్తర ముఖద్వారాన్ని ఈఓ కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. గార్లదిన్నె మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన ఓబిరెడ్డి, నారపరెడ్డి లక్ష్మీనరసింహస్వామి మొక్కుబడిగా రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన ఆలయ ఉత్తర ముఖద్వారానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనాథ్‌రెడ్డి, యువజన నాయకులు భీమిరెడ్డి, ఆమిద్యాల సర్పంచ్ శ్రీరాములు పాల్గొన్నారు.

ముగిసిన సువార్త సభలు

పామిడి: పట్టణంలోని క్రీస్తు కల్వరి పరిచర్య ప్రార్థన మందిరంలో రెండురోజులుగా నిర్వహిస్తున్న రక్షణ ఉజ్జీవ సువార్త సభలు బుధవారం ముగిసాయి. కర్ణాటక రాష్ట్రం హుబ్లీ పట్టణ పాస్టర్ ఓబుల్‌రావు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా పాస్టరమ్మ సురేఖ ఆధ్వర్యంలో భజన బృందం భక్తిగీతాలు ఆలపించారు.భక్తులకు అన్నదానం నిర్వహించారు.

మందు పిచికారీపై అవగాహన

గుత్తి రూరల్: అనగానదొడ్డి, పెద్దొడ్డి లో పంటలకు డ్రోన్ ద్వారా మందు పిచికారీపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. గార్లదిన్నె ట్రాక్టర్ నగర్‌కు చెందిన దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రాల శిక్షణా కేంద్రం సౌజన్యంతో ఆర్ఎంఎం అనే ఎన్‌జీఓ సంస్థ రైతులకు డ్రోన్ ద్వారా వరి, నిమ్మ, బత్తాయి, పత్తి, మిర్చి పంటలకు మందు పిచికారీ చేసి చూపించారు. రైతు శిక్షణ కేంద్రం అధికారులు కమలబాయి, కనకాంబర, ప్రకాష్, గో గ్రీన్ డ్రోన్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాయితీపై జనుము విత్తనాలు అందించాలి

యల్లనూరు: వెన్నపూసపల్లిలో జనుము విత్తనాలు సాగు చేయాలని రైతులు సిద్ధంగా ఉన్నారని, వెంటనే విత్తనాలు పంపిణీ చేయాలని రైతు సంఘం నాయకుడు రాజారామిరెడ్డి బుధవారం కోరారు. అనంతరం వెన్నపూసపల్లి రైతుభరోసా కేంద్రంలో సిబ్బందికి వినతిపత్రం అందించారు. సంఘం మండలాధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి ఉన్నారు.

పొగాకు వాడి జీవితాలు నాశనం చేసుకోవద్దు



గార్లదిన్నెలో పొగాకు ఉత్పత్తులపై అవగాహన ర్యాలీ చేస్తున్న వైద్యసిబ్బంది



యల్లనూరు : పొగాకు వాడబోమని ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: పొగాకు ఉత్పత్తులను వాడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మండల వైద్యాధికారి డాక్టర్ నవీన్‌బాబు సూచించారు. బుధవారం కసాపురం సబ్ సెంటర్‌లో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ నవీన్‌బాబు పొగాకు ఉత్పత్తుల వాడకంతో కలిగే దుష్ప్రబావాలను ప్రజలకు వివరించారు. సీహెచ్‌ఓ లక్ష్మి, ఆరోగ్య కార్యకర్త సుధాకర్, ఏఎన్ఎం జమ్రుత్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి లో మెడికల్ ఆఫీసర్ విష్ణుమూర్తి ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు వల్ల కలిగే అనర్థాలను వివరించారు. అనంతరం నేను నా జీవితంలో ఎప్పటికీ పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులను వాడనని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

యాడికి: ధూమపాన రహిత సమాజం కోసం అందరం కృషి చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ వైద్యాధికారి శ్రీరామ్ కుమార్ అన్నారు. బుధవారం యాడికి పీహెచ్‌సీలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. పొగాకు వినియోగించడం వల్ల నోటి క్యాన్సర్, దంత వ్యాధులు, క్షయ, ఊపిరితిత్తుల క్యాన్సర్ వస్తాయన్నారు.

గార్లదిన్నె: పొగ తాగడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని, పొగాకు ఉత్పత్తులు వాడకం మానేయాలని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ షమీన్ తాజ్ పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీ చేశారు. నంతరం డాక్టర్ షమీన్‌తాజ్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వాడకంతో కలిగే దుష్పరిణామాలను వివరించారు. డాక్టర్లు గౌతమి, దిలీప్, హనీష, సీహెచ్‌ఓ లోకనాథ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

యల్లనూరు: అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కీర్తన, సాయినాగశ్రీ ఆధ్వర్యంలో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ బీడి, సిగరెట్, పొగాకు తాగడం వల్ల ఊపిరితిత్తులు దెబ్బతింటాయన్నారు. బస్టాండు సమీపంలో ఆరోగ్య సిబ్బంది మానవహారంగా నిలబడి నినాదాలు చేశారు. ఎంపీహెచ్‌ఈఓ వీరనారాయణ, దరంసింగ్, సూపర్‌వైజర్లు రాము, విజయలక్ష్మి, ఏఎన్ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: మత్తు పదార్థాలు ప్రాణాంతకమని మండల డాక్టర్ లక్ష్మిస్వాతి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్య సిబ్బంది ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ముందుగా వైద్య సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రి నుంచి తాహసీల్దార్ కార్యాలయం మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. డెంటల్ డాక్టర్ మంజుల, పీహెచ్ఎన్ చెన్నమ్మ, సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, హెల్త్ అసిస్టెంట్లు ధనుంజయ, శివానంద, మిడ్‌లెవల్ ప్రొవైడర్స్, యామిని, జ్యోతి, జయంతి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.